# లారీ కుటుంబ సభ్యులకు అండగా నేను ఉన్నాను

## మ్మెల్యే రాజ్ ఠాకూర్

వాస్తవం : గోదావరిఖని ఆర్ సి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన లారీ కుటుంబ సభ్యులకు పూర్తిస్థాయిలో అందిస్తాను లారీ కుటుంబ సభ్యుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాను మీ ప్రతి సమస్యల పైన గతంలో పోరాటం చేశాను మీ రందరూ అండగా ఉండి నన్ను గెలిపించినందుకు ధన్యవాదాలు లారీ కుటుంబ సభ్యుల సమస్యలను పరిష్కారం చేయడం నా బాధ్యత అన్నారు.ఈరోజు రామగుండం లారీ అసోసియేషన్ కార్యాలయంలో, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ లారీ యజమానుల సంక్షేమ సంఘ సభ్యులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు లారీ యజమానుల సమస్యలను సమీక్షించి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.లారీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ అందుతున్న సంక్షేమ ఫలితాలు తమకూ అందాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అదనంగా, టెండర్ లారీ వ్యవహారాల్లో స్థానిక లారీ యజమానులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఆర్ ఫ్ సి ఎల్ సంస్థలో



అధికారులు తో చర్చించి తమకు మద్దతు కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు.వెంటనే ఎమ్మెల్యే గారు స్పందించి ఆర్ ఎఫ్ సి ఎల్ యజమాన్యంతో మాట్లాడి అవసరమైతే మీ అందరి సమస్య పరిష్కారం కోసం పోరాటం చేసి తీరుతా సమస్యను పరిష్కారం చేస్తా అన్నారు.అంతేకాక HKR సమస్యల పరిష్కారానికి గతంలో ఎమ్మెల్యే చే సిన కృషికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.సమావేశం సంతృప్తికరంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ సంబంధిత లారీ అసోసియేషన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ

## ఒక సంస్కృతిక సందడి

తెలుగు జాతి యొక్క శక్తి, శాంతి, సంప్రదాయాల కలయికగా వెలుగెరగే బోనాల పండుగను, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ %-% సప్తగిరి కాలనీలో ఎంతో భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , ఏజీఎం అరవింద్ రెడ్డి , డీన్ వెంకటస్వామి , మరియు ఇంచార్జులు అనిల్ , శ్రావంతి , తస్లీం , స్వప్న ప్రణాళికాబద్ధంగా పాలుపంచుకున్నారు.పరమాత్మ యొక్క శక్తికి నైవేద్యంగా సమర్పించిన బోనాలు అనేవి కేవలం పండుగ కాదు%...% అది అమ్మవారికి మనం తెలుపుకునే కృతజ్ఞత, మన మనోభావాలను భగవత్కైంకర్యంగా అర్పించే ఆధ్యాత్మిక యాత్ర. ఈ పండుగలో అమ్మవారిని గౌరవించే విధంగా విద్యార్థులు అమ్మవారు అలంకారాలతో పోతురాజుగా సంప్రదాయ దుస్తు



ల్లో ప్రదర్శనలతో పాఠశాల ఆవరణను కళాత్మకంగా మార్చేశారు.సాంస్కృతిక వారసత్వానికి పునాదిగా%" % ఈ ఉత్సవం ద్వారా విద్యార్థులలో భక్తి భావం పెంపొందడంతో పాటు, మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవ భావనను నింపే ప్రయత్నం జరిగింది. చిన్నారి మనసుల్లో సంస్కార విత్తనాలు నాటే ప్రయత్నానికి ఇది అద్భుతమైన ఆరంభం.

# 21న కొత్త రేషన్ కార్డుల పంపిణీ

వాస్తవం : క్యాతన్ పల్లి

కార్మిక శాఖ మంత్రి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా మందమర్రి లోని సాయిమిత్ర గార్డెన్స్ లో ఈ నెల 21న క్యాతనపల్లి మున్సిపాలిటీ లో కొత్తగా శాంక్షన్ అయిన రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుంది అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, పిన్నింటి రఘునాథ్ రెడ్డి, విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, పథకాల అమలుకు రేషన్ కార్డు ముఖ్యమని గుర్తించి అర్హులకు నూతన రేషన్ కార్డులు ఇచ్చే పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని,వీటితో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సులువుగా అందించటం వీలవుతుందని అన్నారు. రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపాలిటీలో సుమారు 1500 కొత్త రేషన్ కార్డులు అప్రూవయ్యాయని, తొలి విడతగా సుమారు 650 నూతన రేషన్ కార్డులను



మంత్రి సోమవారం లబ్దిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు వివేక్ వెంకటస్వామి విశేషమైన కృషి చేస్తున్నారని, మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే దృష్టికి,అధికారుల దృష్టికి తెలియజేసే విధంగ కాంగ్రెస్ పార్టీ, నాయకులుకృషిచేస్తారని,తెలిపారు..ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్,గండి కుమార్ గౌడ్,కట్ల రమేష్,కుర్మ సురేందర్, సంఘ రవి, వెంకట్ రెడ్డి,వీరస్వామి ,రవీందర్,రామ కృష్ణ,రాంసాయి,లచ్చులు,గుర్రం శ్రీనివాస్,నగేష్,కుర్మ సిద్దార్థ్,హరిప్రసాద్,భాస్కర్,తేజ,సాయి,మహిళా నాయకురాళ్లు పుష్ప,రాజేశ్వరి,సునీత,పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత అదుపులో ఒకరు, మరో ఇద్దరు పరార్



వాస్తవం : ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ

ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ్‌కిరణ్ ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో 100 గ్రాముల గంజాయి పట్టుబడినట్లు ఎస్సై టి.ఉదయ్‌కిరణ్ తెలిపారు. శుక్రవారం రాత్రి ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ ప్రాంతంలో సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో స్కూటీపై వెళుతున్న ఒకరిని నిలిపి వాహన సంబంధిత పత్రాలను తనిఖీ చేస్తుండగా గంజాయి కనిపించింది. దీంతో అతడితో ఉన్న వారిని పట్టుకునే లోపున ఇద్దరు పరారయ్యారని, ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి 100 గ్రాములు ఉంటుందని, నిందితుడు రామగుండం కార్పొరేషన్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొల్లి అజయ్, పరారైన ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఒక స్కూటీతో పాటు మరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. నిషేధిత గంజాయిని విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అన్నారు.

# తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో నిర్వహించిన బి.ఆర్.ఎస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు



## చీటీ నర్సింగరావు

వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లాతంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో నిర్వహించిన బి ఆర్ ఎస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సమావేశాని రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,బొల్లి రామ్మోహన్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు, ఈ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజాభింకర్ రాజన్న,పాక్స్ చైర్మన్ బండి దేవదాస్,మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య,మాజీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వలకొండ వేణుగోపాల్ రావు,మాజీ సర్పంచ్ కొయ్యడ రమేష్ ,భాస్కర్,చిలివేరి నర్సయ్య,అంజయ్య,అమర్ రావు, బి ఆర్ ఎస్ నాయకులు,,మండల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఫిల్టర్ బెడ్ ప్లాంట్ సందర్శించిన వైద్య విద్యార్థులు

వాస్తవం : రామగుండం

రామగుండం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ముర్మూరు గ్రామంలోని మిషన్ భగీరథ పంప్ హౌస్ ను రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల 2022 బ్యాచ్ 3వ సం. వైద్య విద్యార్థులు 50 మంది వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్ ఆదేశానుసారము కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట హెచ్ ఓ డి డా.శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రాక్టికల్ ఫీల్డ్ విసిట్ లో బాగంగా మూరుమూర్ లోని పంప్ హౌస్ లో గల నీటి శుద్ధీకరణ విభాగాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ ఎఇ పూర్ణచందర్, డిఇ కిరన్ కుమార్, వైద్య విద్యార్థులు కు నీటి శుద్ధీకరణ విధానాన్ని విపులంగా వివరించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు డాక్టర్ కావ్య రాసన్, డాక్టర్ అఖిల్, జిఆర్.1 ఎం.ఎస్. డబ్లు పి.రవీందర్,ఆరోగ్య పర్యవేక్షకులు టి.నాగరాజు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు .



# ఎటిఎం తరహా......

## ఎనీ టైం ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ రెన్యూ కన్ సెర్న్ పౌండేషన్ ఆధ్వర్యంలో నూకలమర్రి లో శుద్ధజలం

వాస్తవం : వేములవాడ

ప్రతి మనిషికి డబ్బులు కన్నా ప్రాణాన్ని కాపాడేందుకు జలం ముఖ్యం. వేములవాడ మండలం నూకలమర్రి గ్రామంలో రెన్యూ కన్ సెర్న్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుద్ధ జల ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రారంభించారు. ఎటిఎం తరహా ఎనీ టైం ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ఏర్పాటుచేసి గ్రామ పంచాయతీకి ఫౌండేషన్ అప్పగించింది. ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ నిర్వాహణకు సామర్ల రెబక్ ని నియమించారు. "వాస్తవం" పనిలో పనిగా వాటర్ ప్లాంట్ ను పరిశీలించగా వివరాలు తెలిపారు. శుద్ధ జల కేంద్రంలో ఎటిఎం తరహా ప్యూరిఫైడ్ వాటర్ 20 లీటర్ ల క్యాన్ పొందాలంటే రూ.5 క్లైయిన్ వేసేలా మిషన్ బిగించారు. గ్రామంలో ప్రజలకు ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ పొద్దంతా, రాత్రంతా అందుకునేలా ఏర్పాటు చేశారు.గ్రామ ప్రజల కోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వంత ఖర్చుతో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ కేటాయించి గ్రామపంచాయతీకి అప్పగించారు. వాటర్ డ్రింకింగ్ ప్యూరిఫైడ్ ప్లాంట్ నిర్వాహకులు రబక్ ని నియమించగా సక్రమంగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రతిరోజు ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను అనేకమంది వాడుకుంటున్నారని ప్రకటించారు.స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న చెత్త బండి పనులను సైతం రెబక్ విధులు నిర్వర్తిస్తున్నాడు.నూకలమర్రి గ్రామంలో రేయింబవళ్ళు ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఫౌండేషన్, నిర్వాహకులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించిన పిడి విజయ్ సింగ్

వాస్తవం : వలిగొండ

పట్టణ కేంద్రంలో శనివారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా హౌసింగ్ పిడి విజయ్ సింగ్ ఇల్లు బేస్మెంటు లెవెల్ లో ఉన్న నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శి నాగరాజు నాయకులు కొండూరు సాయి ఇల్లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంక్ ఆఫ్ బరోడా 180 ఫౌండేషన్ డే

## విద్యార్థులకు స్టేషనరీ వితరణ

వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

వేములవాడ అర్బన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన పెన్, పెన్సిల్, ఎరేజర్ కంపాస్ బాక్స్ మరియు పాఠశాలకు బ్లూ టూత్ మైక్ సెట్ అందించిన బ్యాంక్ ఆఫ్ బరోడా వేములవాడ శాఖ మేనేజర్ ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా వేములవాడ శాఖ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# వాణీనికేతన్ హైస్కూల్‌లో ఘనంగా బోనాల సంబరాలు



వాస్తవం : ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్లో బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో శనివారం ఏర్పాటుచేసిన బోనాల కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థులు బోనాలు ఎత్తుకొని పాఠశాల నుండి బస్టాండ్ మీదుగా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. పోతరాజుల విన్యాసాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అబ్బురపరిచాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి, రాజు, సుమంగళి, శోభ, సునంద, రేఖ, కళ్యాణి, రేణుక, లావణ్య, మహాలక్ష్మి, జలజ, మౌనిక,రేణుక, శాంత, పద్మ, సునీత, శామీమా లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మెహందీ కార్యక్రమం





వాస్తవం : వేములవాడ

విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి ,దుర్గ వాహిని ఆధ్వర్యంలో శనివారం వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో సామూహిక మెహందీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పట్టణ మహిళా మణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు రుద్రోజి స్వరూప ప్రారంభించారు. గోరింటాకు మహిళా మణులు అందరూ పెట్టుకొని ఆనందం వ్యక్తం చేశారు. గోరింటాకు, హిందూ సనాతన ధర్మం ప్రాముఖ్యతను విశిష్టతను వివరించారు. సామూహిక గోరింటాకు ఉత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని మహిళలు అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు చేపూరి అశోక్ , జిల్లా కార్యదర్శి విద్యాసాగర్,గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, గౌరిశెట్టి శ్రీనివాస్, మామిడిశెట్టి శరత్, కటకం ప్రశాంత్ అధిక సంఖ్యలో మహిళలు, యువతిలు పాల్గొన్నారు.

# కన్నాల ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన డిఇఓ



వాస్తవం : మంథని

పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి శనివారం మంథని మండలం కన్నాల గ్రామంలో ఉన్నత పాఠశాల,కన్నాల ప్రాథమిక పాఠశాల,నాగారం పాఠశాలలను ఆకస్మిక సందర్శన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రారంభించిన ఎ.ఐ తరగతులను,ఎల్ఐపి,ఎఫ్ఎల్ఎన్. తరగతులు పరిశీలించి విద్యార్థులు,ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు.క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ చేసి ఉపాధ్యాయుల బోధన పరిశీలన,విద్యార్థుల సామర్థ్యాలను గమనించి తగిన సూచనలు చేశారు.ఎఫ్ఆర్ఎస్ విషయం,లైబ్రరీ, గేమ్స్ఉండాలి అన్నారు.అదేవిధంగా విద్యార్థులు ప్రతి రోజు 100 శాతం హాజరు కావాలని,అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని,పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.ఈ సందర్భంగా డిఇఓ తో పాటు ఎమ్ఇఓ లక్ష్మీ,హెచ్ఎమ్ హరి ప్రసాద్,డి ఆర్ పి రవీందర్,పిఎస్ హెచ్ఎమ్ మధు పాల్గొన్నారు.






# నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు కూడ మంజూరు చేయలేదు**

**కోనరావుపేట మండలం శ్రీనివాస గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్**






వాస్తవం : కోనరావుపేట

నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు. కోనరావుపేట మండలం శ్రీనివాస గార్డెన్స్ లో కొనరావుపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు శనివారం ఆది శ్రీనివాస్ నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు గా మారిందన్నారు.కొనరావుపేట మండలంలో 889 నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, 1806 మంది పేర్లను నూతనంగా నమోదు చేయటం జరిగిందని, వీటి ద్వారా దాదాపు 2696 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు,27 లక్షల 83 వేల అదనపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు.ధనికులకు పేదలకు తేడా లేకుండా ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.గతంలో 10 సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడ మంజూరు చేయలేదన్నారు.కెసిఆర్ రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల తో అప్పుల కుప్పగా మార్చి ఆర్థికంగా విధ్వంసం చేశారని అన్నారు.గత ప్రభుత్వం అమలు చేసిన ఒక్క పథకాన్ని రద్దు చేయకుండా నూతన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.దేశంలోనే పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ప్రారంభం చేసిందని అన్నారు.గత పది సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి పేద ప్రజలను నిలువునా కెసిఆర్ మోసం చేశాడని దుయ్యబట్టారు.గల్ఫ్ లో ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల ఎక్స్ గ్రెసియాను రాష్ట్రంలోనే కొనరావుపేట మండలంలో అమలు చేశామని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని అమలు చేసేందుకు పంచాయతీ రాజ్ చట్టం-2018కి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.నిండు మనసుతో ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని అన్నారు.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాల్లపల్లి ప్రభాకర్,డిఎం సివిల్ సప్లై రజిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుషేక్ ఫిరోజ్ పాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, గొట్టె రుక్మిణీ, మండల తహసిల్దార్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరక్టర్లు ,లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఆషాఢ మాస గోరింటాకు,బోనాల సంబురాలు



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం కల్వచర్ల లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో అషాఢ మాస గోరింటాకు,బోనాల పండగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం నకు విద్యార్థినిలు అందరూ గోరింటాకు తో హాజరైనారు.అధిక మంది విద్యార్థిని,విద్యార్థులు అమ్మవారి వేషధారణలో,పోతురాజు వేషాలలో వచ్చి కార్యక్రమమునకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులలో బోనాలతో హాజరైనారు.దాదాపు 200 మంది విద్యార్థిని,విద్యార్థులు,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులచే స్థానిక తెలంగాణ చౌరస్తా నుండి మార్కెట్ రోడ్ వరకు 100 బోనాల తో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి,ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మన తెలుగు వారి ప్రతి పండుగ యొక్క సంస్కృతి,సంప్రదాయాల గురించి పిల్లలకు తెలుపుతూ ఇప్పుడు ఇక ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ,మన సంస్కృతి,సంప్రదాయాలు కపాడే విధంగా ఈ లాంటి కార్యక్రమాలు చేయడంలో మన కృష్ణవేణి ముందుంటుందని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట




## రేషన్ కార్డు కోసం దంపతుల భిక్షాటనతో నిరసన

వాస్తవం : వేములవాడ

వేములవాడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం దంపతులు భిక్షాటన చేసి వినూత్న నిరసన తెలిపారు. తాళ్లపల్లి అక్షయ్-మమత దంపతులు గత మూడు నెలలుగా రేషన్ కార్డు కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా తమ సమస్యకు పరిష్కారం లేకపోవడంతో ఈ విధంగా నిరసనకు దిగినట్లు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆవేదన వ్యక్తం చేసిన వారు, ఓపిక పోయి మీడియా ద్వారా మా సమస్యను తెలియజేయడానికి వచ్చాం అన్నారు. విలేకరులు విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లిన తర్వాత, అధికారుల ప్రతిస్పందనలో మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పుట్ట మధుకర్



వాస్తవం : రామగిరి

శనివారం రత్నపూర్ గ్రామంలో సుంకె శ్రీనివాస్ దశ దినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ,మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు మ్యాదరవేన కుమార్,మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ధర్మూల రాజసంపత్,మండల సోషల్ మీడియా ఇంచార్జీ బర్ల కుమార్,నాయకులు కాపరబోయిన భాస్కర్,దుబ్బాక సత్య రెడ్డి,బాద్రపు ప్రశాంత్,వేగోలపు మల్లయ్య,బత్తిని ప్రశాంత్, సల్పల సదానందం,సందనవేన కుమార్, బొంగురాల రవి,గుమ్మడి ప్రసాద్,మట్ట రాజు,కాట అనిల్,కొవ్వూరి సురేష్,బెజ్జల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెమిస్టర్ ఫలితాలలో గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సి

శుక్రవారం శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన 2 ,4,5 సెమిస్టర్ ఫలితాలలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి పీజీ, డిగ్రీ కళాశాల విద్యార్థులు బీకాం,బీఎస్సీ, బీబీఏ విభాగం నుండి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచడం జరిగింది. ఆకుల శ్రీలేఖ 9.28, వాసాల సింధుజ 9.18, భూతగడ్డ మహేశ్వరి 9.13, భీముని కీర్తన 9.02, బాతుల స్వప్న 9.01, గోనె మధుమిత 9, బొద్దుపల్లి శాలిని 9, సాత్విక వేమూసాని 9, జమ్మికుంట సాయి మేఘన 9,కల్లేపల్లి అక్షిత 8.85, సనా 8.85, మెండె వందన 8.82, ఎస్జిపిఏ సాధించడం జరిగింది. 8.0 పైగా ఎస్జీపిఏ 86 మంది విద్యార్థులు సాధించడం జరిగింది. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ అభినందిస్తూ




ప్రతి సెమిస్టర్ లాగానే ఈ సెమిస్టర్ లో కూడా చక్కటి ఫలితాలు సాధించాలని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉన్నతమైన స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ జె.రవీందర్,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# నోబెల్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సి

రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామం లోని నోబెల్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ..మహిళల భద్రత,ఆన్లైన్ మోసాలపై,యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్,ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గు




రవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపుల కు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, కరస్పండెంట్ మోహన్ రాజా ,హెడ్ మాస్టర్ ప్రణిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో విద్యార్థులతో బోనాల పండుగ

వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణంలోని అశోక్ నగర్ సెలెస్టియల్ హైస్కూల్లో శనివారం విద్యార్థిని విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో బోనాలు పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా వివిధ పాటలపై వివిధ వేషాధారణలతో బాలబాలికలు నృత్యాలు చేశారు. అనంతరం అమ్మవారు, శివసత్తుల, పోతరాజుల వేషధారణలతో డప్పు చప్పుళ్ళ బోనాలు నెత్తిన ఎత్తుకొని నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లి వద్దకు వెళ్లి బోనాల లోని నైవేద్యం అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమం అంతా ఎంతో శోభాయ మానంగా జరి



గింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కస్పాండెంట్ బుర్ర రాధ కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ మచ్చ ఇందిర, సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఆఫ్ బరోడా 180 ఫౌండేషన్ డే

## విద్యార్థులకు స్టేషనరీ వితరణ

వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

వేములవాడ అర్బన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలపాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన పెన్, పెన్సిల్, ఎరేజర్ కంపాస్ బాక్స్ మరియు పాఠశాలకు బ్లూ టూత్ మైక్ సెట్ అందించిన బ్యాంక్ ఆఫ్ బరోడా వేములవాడ బ్రాంచ్ హెడ్ రోహన్ కార్తీక్, ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా వేములవాడ శాఖ సిబ్బంది , పాఠశాల ప్రధానోపాధ్యాయురా



లు ప్రేమలత,, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు ప్రశాంతి , వెన్నెల, శోభా రాణి, వాణి. సాయి సౌమ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం గేట్లో తీవ్ర బురద, చెత్తా చెదారంతో పనిచేయని, డ్రైనేజీలు, దోమలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు



వాస్తవం : ఫర్టిలైజర్ సిటీ

రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ గేటు పరిధిలోని పరిసర ప్రాంతాలలో దోమల బెడదా, బురదతో కూడిన కాలువలు, డ్రైనేజీలు,దారుల మాయం అయి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క ప్రక్క ఆర్. ఎం. సి. వంద రోజుల ప్రణాళికతో వాడ, వాడ లలో గుంతలు, మురికి కాలువలు శుభ్రం చేస్తున్నామని,విరివిగా, ప్రచారం చేస్తున్న, క్రమంలో స్థానిక లక్ష్మ పురం గేటు వైపు మంత్రం చూడకుండా దాటేసి వెళ్తున్నారని, స్థానికులు వాపోతున్నారు.మరో ప్రక్క ఇష్టం ఉన్నపుడు, కరెంట్ కట్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు, గురి చేస్తున్నారు. సకాలంలో పన్నులు కట్టాలని వార్షిక సంవత్సరం,లో మాత్రం ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి పన్నులు వసూలు చేసారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు,లేక బురదలో,రాకపోకలు సాగిస్తున్నామని భాదను వ్యక్తం చేస్తున్నారు.చెత్త డబ్బాలు,కూడ పెట్టడం లేదని తెలిపారు. రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ సంబధిత అధికారుల, స్థానిక నాయకులు వెంటనే స్పందించి రోడ్ల సమస్యలను పరిష్కరించాలని, విన్నవించుకుంటున్నారు. లక్ష్మీపురం,గేటు,ప్రజలు.

## మల్యాల ఎస్సీ కాలనీ ప్రైమరీ స్కూల్ అంగన్వాడీ కేంద్రంలో బోనాల సంబరాలు



వాస్తవం : చందుర్తి

తెలంగాణ సంస్కృతిలో భాగమైన బోనాల ఉత్సవాన్ని శనివారం చందుర్తి మండలం మల్యాల ఎస్సీ కాలనీ ప్రైమరీ స్కూల్లో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల చిన్ననాటి నుంచే విద్యార్థిని విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. విద్యార్థినిలు బోనాలు ఎత్తుకొని, విద్యార్థులు పోతరాజుల విన్యాసాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత, విద్యా వాలంటరీ సునీత, వర్షిణి, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాఠశాలలో బోనాల పండగ కార్యక్రమం

### చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని మండల పరిషత్



వాస్తవం : చందుర్తి

ప్రాథమిక పాఠశాలలో బోనాల పండుగ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరుపుకోనున్నారు . విద్యార్థులు అమ్మవారిలా తయారయ్యి భోనాలు నెత్తిన మొస్తూ పోతరాజుల హంగామాతో నాట్యమాడారు ఈ పండగను ఉద్దేషిస్తూ ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో శక్తి దేవత మహంకాళి అమ్మవారికి అంకితం చేయబడింది. పండుగ రోజున, భక్తులు "బోనం" అని పిలిచే నైవేద్యాలను అమ్మవారికి సమర్పిస్తారు. ఇందులో మహిళలు బోనాలు సిద్ధం చేసుకుని అమ్మవారికి అర్పిస్తారు. బోనం అంటే భోజనం అని అర్థం, అదేవిదంగా అమ్మవారికి నైవేద్యంగా సమర్పించే వంటకంగా దీనిని భావిస్తారని మన గ్రామీణ ప్రాంతాలలో వనదేవతలు గ్రామదేవతలను పూజించుకుంటాము పంటలు బాగా పండాలని పశు పక్షాదులు బాగుండాలని పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని సిరిసంపదలు కలగాలని దేవతలను కోరుతూ వారికి నైవేద్యాన్ని అర్పిస్తామని ఇందులో పోతరాజుల కోలాహలం అంతా ఇంతా కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మా, వంగ మాదవి, మ్యాదరి నవ్య విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మట్టి రోడ్లతో నానా అవస్థ

### చినుకు పడితే చిత్తడే



వాస్తవం : రాజేంద్రనగర్

ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ కాలనీలో మట్టి రోడ్లతో నానా అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం పడ్డ వర్షానికి బండ్లగూడ మున్సిపాలిటీ పరిధిలోని కిస్మత్పూర్ ఇందిరమ్మ కాలనీలో రోడ్లు జలమయమయ్యాయి. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ... చినుకు పడితే బురదమయంతో రోడ్లు చిత్తడిగా మారుతున్నాయని వాపోయారు. సీసీ రోడ్లు లేకపోవడంతో వర్షం పడ్డప్పుడల్లా ఇక్కడ ఇదే పరిస్థితి నెలకొంటుందని అన్నారు. డ్రైనేజీ లైన్ లు కూడా నిండిపోవడంతో వర్షపు నీరు సాఫీగా వెళ్లలేక ఇళ్లలోకి వచ్చి చేరుతుందని ఆరోపించారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో కూడా అధికారులు , బల్దియా సిబ్బంది పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

### తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లాఅధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ టిఆర్ టిఎఫ్ సభ్యత్వరా సేకరణ





వాస్తవం : ఎల్లారెడ్డిపేట

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎల్లారెడ్డిపేట మండలలో ని వివిధ పాఠశాలల్లోసభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన టిఆర్ టిఎఫ్ రాజన్న సిరిసిల్ల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ లు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగ ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఫైనల్, పార్ట్ ఫైనల్, సరెండర్ లీవుల బిల్లులు, పెండింగ్ లో ఉన్నాయన్నారు. చాలా మంది ఉపాధ్యాయులు పిల్లల పెళ్లిళ్ల కొరకు, సొంత ఇంటి నిర్మాణం కోసం జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ జల్లులు క్లైమ్ చేసుకుని ఉన్నారు. గత రెండు సంవత్సరాలు గడుస్తున్న కానీ బిల్లులు ప్రభుత్వం విడుదల చేయకపోవడం బాధాకర మన్నారు.అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మూడు డి ఏ లను కూడా ప్రభుత్వం విడుదల చేయాలనీ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించడం ద్వారా ప్రైవేటు పాఠశాలలలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో గణనీయంగా చేర్పించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య పెంచడం అభినందనీయమన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలకు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని ఒక ప్రధానోపాధ్యాయున్ని నియమించాలన్నారు. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ టిఎఫ్ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్, సిరిసిల్ల మండల అధ్యక్షులు పోతుగంటి రమేష్ టిఆర్ టిఎఫ్ సీనియర్ నాయకులు మూడ్ భరత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

**రాబోవు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి**
**విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి**
**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**





వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరు కృషి చేయాలని పోలీస్ అధికారులకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులతో శనివారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.మొదటగా జిల్లాలో నేరాల నియంత్రణకు తీసుకుంటున్న భద్రత చర్యలు,పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్లో ఉన్న కేసులు వాటి వివరాలు ప్రస్తుత స్థితిగతులు అడిగి తెలుసుకుని పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.....ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తుని చేపట్టి నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని, కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై,తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై పకడ్బందీగా అమలు చేయాలనన్నారు.త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండి పకడ్బందిగా పని చేయాలని,గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రద్దీగాల ప్రాంతాల్లో, ప్రధాన కూడళ్ళ వద్ద గస్తీ కస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ వాహనాల నిర్వహణ పై జాగ్రత్తలు పాటించాలి.జిల్లా మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు తలెత్తుతున్న సమస్యలకు తక్షణమే స్పందించి సత్వర సేవలందించేందుకు రాష్ట్ర పోలీస్ శాఖ నుండి కేటాయించబడిన పెట్రోకార్,బొలెరో వాహనాల నిర్వహణపై అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన పెట్రోకార్, బొలెరో వాహనాలను తనిఖీ చేసి వాటి నిర్వహణ పరిస్థితిపై సమగ్ర సమాచారం తెలుసుకొని,వాహనాలు ఎల్లప్పుడూ కండిషన్ లో ఉండేలా చూసుకోవడం ద్వారా అనుకోని సంఘటనలు జరిగిన సందర్భాల్లో తక్షణమే స్పందించి సకాలంలో ఘటనా స్థలానికి చేరుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఈసమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య,సిఐ లు మొగిలి, శ్రీనివాస్,వీరప్రసాద్, శ్రీనివాస్, జి వెంకటేశ్వర్లు,మధుకర్, నాగేశ్వరరావు, నటేష్,ఆర్ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలని, ఎంఎంటీఎస్ రైలును పొడిగించాలని రైల్వే మంత్రికి స్థానిక బిజెపి నాయకుల వినతి



వాస్తవం : చేవెళ్ల

శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ కు శనివారం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ లో పలు రైళ్లను ఆపాలని కేంద్ర మంత్రులు వారు కోరారు. 1) ట్రైన్ నెంబర్ 17319 హుబ్లీ జంక్షన్ నుండి హైదరాబాద్ వెళ్లే రైలు 2) ట్రైన్ నెంబర్ 18520 ముంబై ఎల్.టి.టి నుండి విశాఖపట్నం జంక్షన్ రైలు 3) ట్రైన్ నెంబర్ 12750 బీదర్ నుండి మచిలీపట్నం 4) ట్రైన్ నెంబర్ 17320 హైదరాబాద్ నుండి హుబ్లీ జంక్షన్ రైలు 5) ట్రైన్ నెంబర్ 18519 విశాఖపట్నం జంక్షన్ నుండి ముంబై రైలు 6) ట్రైన్ నెంబర్ 12749 మచిలీపట్నం నుండి బీదర్ రైళ్లను ఆపాలని, ఎంఎంటీఎస్ రైలు లింగంపల్లి నుండి శంకర్‌పల్లి వరకు పొడిగించాలని వారు కోరారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి వైభవం రెడ్డి చేవెళ్ల మండల్ బిజెపి ప్రెసిడెంట్ శ్రీకాంత్ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



వాస్తవం : శంకరపట్నం

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని వంకాయ గూడెం గ్రామానికి చెందిన మూల రాకేష్ (28) విద్యుత్ షాక్‌తో శనివారం ఉదయం మరణించాడు. జనసేన పార్టీ మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ పడాల ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు నేమునూరి శంకర్ గౌడ్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి జన సైనికుడైన మూల రాకేష్ కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని అతని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# అమ్మా బయలెల్లినాది..బోనమెత్తిన తెలంగాణ సంస్కృతి

## నేడు బడంగ్పేట్ మున్సిపల్ పరిధిలో బోనాలు

(బైలైన్ – తోకల లక్ష్మణ్)

వాస్తవం : బాలాపూర్

మన తెలంగాణలో ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ బోనాల పండుగ. ప్రత్యేకించి హై%అ%దరాబాద్ మహానగరంలో అమ్మవారి ఆలయాలు ఆకుపచ్చని తోరణాలతో, విద్యుత్ దీవ కాంతులతో శోభాయమానంగా అలంకరించ బడుతాయి. ఆషాడ మాసంలో ఈ పండుగ జరుపుకుంటాం. ఆషాడ మాసంలో దేవి పుట్టింటికి వెళుతుందని నమ్మకం. అందుకే భక్తులు ఈ పండుగ సమయంలో దేవిని దర్శించుకుని తమ బిడ్డ ఇంటికి వచ్చిన భావనతో, భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పిస్తారు. ఆషాడంలోనే కాకుండా కొన్ని ప్రాంతాల్లో శ్రావణంలో కూడా జరుపుకుంటారు.వేడుకల చరిత్ర ఇదీ :తెలంగాణలో బోనాలు వెయ్యేళ్ల కిందటి నుంచి కొనసాగుతున్నాయని చరిత్రకారులు చెబుతున్నారు. కాకతీయ రాజుల కాలంలో ప్రతాప రుద్రుడు గోల్కొండ జగదాంబిక ఆలయంలో బోనాల సమయంలో పూజలు చేశారని ప్రతీతి. 600 ఏళ్ల కిందట శ్రీకృష్ణదేవరాయలు ఏడుకోళ్ల నవదత్తి ఆలయాన్ని నిర్మించి బోనాలు సమర్పించారని చరిత్రకారులు చెబుతున్నారు. అలాగే 1676లో సర్వాయి పాపన్న కరీంనగర్ లో ఎల్లమ్మ గుడిని కట్టించి బోనాలు సమర్పించారని నానుడి. కులీకుతుబ్షా, బాదుషా, తానీషా పాలనలోనూ గోల్కొండ, హైదరాబాద్ ప్రాంతాల్లో బోనాలు వైభవంగా సాగేవి.బోనమెత్తిన తెలంగాణ సంస్కృతి :తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఆషాఢ బోనాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి సంవత్సరం గోల్కొండ శ్రీ జగదాంబ అమ్మవారికి మొదటి బంగారు బోనం సమర్పించడంతో ప్రారంభమైన ఉత్సవాలు ఆషాడమాసం ముగిసే వరకు, కొన్ని





ప్రాంతాల్లో శ్రావణంలో సైతం జరుపుకొని ముగిస్తారు. డప్పు వాయిద్యాలు, గజ్జెల సవ్వళ్లు, పోతురాజులు, శివసత్తుల విన్యాసాలు, భక్తుల పూనకాలు, పొర్లు దండాలతో మహానగరం సందడిగా మారుతుంది. బోనం అంటే భోజనం .... :బోనం అంటే అమ్మకు భోజనం. దేవికి సమర్పించే నైవేద్యం అన్నమాట! మామూలుగా మహిళలు ఎంతో నిష్టగా వండిన అన్నం, పెరుగు, బెల్లం, పాలు, కొన్నిసార్లు ఉల్లిపాయలతో కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ బోనాన్ని మట్టి లేక రాగి కుండలలో తయారు చేస్తారు. బోనాల కుండలను వేపాకులు, పసువు, కుంకుమ, కడి (తెల్ల ముగ్గు)తో అలంకరించి, పైన దీపం ఉంచుతారు. మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ మొదలైన అమ్మవార్లను పూజిస్తారు. బోనం తలపై ఉంచుకుని అమ్మవారి గుడికి తీసుకువెళ్తారు.ఇలా చేయడం వల్ల ప్రజలు సుఖశాంతులతో ఉంటారు. బోనాల మహోత్సవాలలో విన్యాసాలు చేసే పోతురాజులు అమ్మవారి సోదరులు అని శాస్త్రాల్లో పేర్కొన్నారు. ఆమెకు స్వాగతం పలుకుతూ, వీధుల్లో దుష్టశక్తులను తరిమికొట్టేందుకు కొరడాలతో విన్యాసాలు చేస్తారని ఓ నమ్మకం. మగవారు, పిల్లలు డప్పువాయిద్యాల జోరులో చిందులేస్తూ అడుతూ గుడికి వెళ్తారు.బోనాల వెనుక ఆచారం :తెలుగు సంప్రదాయం ప్రకారం ఆషాఢమాసంలో అమ్మవారు పుట్టింటికి వస్తుందని నమ్మకం. ఒక కుటుంబం తమ కుమార్తెను తమ ఇంటికి ఎంత ప్రేమగా ఆహ్వానిస్తారో అంతే ఆప్యాయతతో భక్తులు అమ్మవారికి ఇష్టమైన భోజనం, చీర, సారెలతో బోనాలు సమర్పిస్తారని విశ్వాసం. మహంకాళి, ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి, నూకాలమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి, మైసమ్మ, బాలమ్మ, ముత్యాలమ్మ ఇలా పేర్లు వేరైనా తల్లి ఒక్కటే. ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో పూజలందుకుంటూ ఉంటుంది.బోనాలు ఎలా జరుపుకోవాలి? మొక్కులు ఇలా..బోనాల రోజు భక్తులు తలస్నానం చేసి, నూతన వస్త్రాలు ధరించాలి. ఇంటి దగ్గరే బోనం తయారు చేసుకొని డప్పు కళాకారులు ముందు నడుస్తుండగా మహిళలు ఆ కుండను తలమీద పెట్టుకొని అమ్మవారి దర్శనానికి వెళ్తారు. దర్శనం తరువాత ఆ ప్రసాదాన్ని కుటుంబసభ్యులంతా కలిసి స్వీకరిస్తారు. వండిన బోనం సమర్పించలేనివారు అమ్మవారికి బియ్యాన్ని కూడా అందజేయొచ్చు. బోనాల సందర్భంగా అమ్మవారి సమక్షంలో కోళ్లు, మేకలను కూడా బలి ఇస్తుంటారు. తమ కోరికలు నెరవేరడం, తమను ఆపదల నుంచి గట్టెకించినందుకు కృతజ్ఞతగా ఇలా చేస్తుంటారు.దేశవిదేశాల్లో బోనాలు :బోనాలు ముఖ్యంగా తెలంగాణ, రాయలసీమ, కర్ణాటక, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తారు. బోనాల ఖ్యాతి ఇప్పుడు విదేశాలకూ చేరింది. అక్కడ స్థిరపడిన తెలుగువాళ్లు ఏటా ఘనంగా బోనాలు చేస్తూ అక్కడి వారికి మన సంప్రదాయాలను పరిచయం చేస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## గత పాలకులు మోత్కరావుపేట –చందుర్తి రోడ్డు నిర్మాణానికి అనుమతులు కూడా తేలేకపోయారు

## చందుర్తి లో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వాస్తవం : చందుర్తి

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు. చందుర్తి మండల కేంద్రంలోని పురగిరి క్షత్రియ కళ్యాణ మండపంలో నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు శనివారం ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు గా మారిందన్నారు.చందుర్తి మండలంలో 254 నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని,1995 మంది పేర్లను నూతనంగా నమోదు చేయటం జరిగిందని, వీటి ద్వారా దాదాపు 2249 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు,27 లక్షల 83 వేల అదునపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన ఒక్కా పథకాన్ని రద్దు చేయకుండా నూతన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గం





టల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు.ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.దేశంలోనీ పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్మే ప్రారంభం చేసిందని అన్నారు.గత పది సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి పేద ప్రజలను నిలువునా కెసిఆర్ మోసం చేశాడని దుయ్యబట్టారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని అమలు చేసేందుకు పంచాయతీ రాజ్ చట్టం-2018కి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.బీసీ బిల్లు అసెంబ్లీ లో అమలు చేసే సందర్భంలో అందులో విప్ భాగస్వామ్యం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.త్వరలోనే చందుర్తి- మోత్కూరురావు పేట రోడ్డు పనులు ప్రారంభం వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి, చందుర్తి మండలాల ప్రజల కోరిక మేరకే చందుర్తి- మోత్కురావు పేట రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు.గత పది సంవత్సరాలలో కనీసం రోడ్డు నిర్మాణానికి అనుమతులు కూడా తీసుకరలేకపోయారని అన్నారు.కానీ తను గెలిచిన 11 నెలలోపే అటవీ అనుమతులు తీసుకురావడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభం చేయడం జరుగుతుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి,వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్ లు ఇందూరి మధు, ఇసరి శ్రీనివాస్, మర్రి కృష్ణ, నాగుల శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, పార్టీ నాయకులు భీమరాజు కనకరాజు, సంటి యేసుదాసు, ప్రసాద్, పులి సత్యం గౌడ్, సంతపురి బాల్ రెడ్డి, నేతికుంట జలపతి, మ్యాకల గణేష్, వేల్పుల దేవ స్వామి, లింగంపల్లి అజయ్ కుమార్, బానాల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడిగా పిట్ల శ్రీధర్

## ఊపిరి ఉన్నంతవరకు జాతి కోసం అహర్నిశలుగా కృషి చేస్తాను జాతీయ అధ్యక్షుడి ప్రకటన





జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులుగా పిట్ల శ్రీధర్ ,జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులుగా పిట్ల శ్రీధ ర్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు జాతీయ ప్రధాన కార్య దర్శి కుంచాల ఏడుకొండలు.. జాతీయ గౌరవాధ్యక్షులు రూపంలోకనాథం తెలిపారు.. .. నూతన జాతీయ అధ్య క్షులుగా ఎన్నికైన పిట్ల శ్రీధర్ మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చడానికి జాతీయ స్థాయిలో పోరాటం చేసి సాధిస్తామన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చినందుకు ప్రభుత్వాని కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని.. వడ్డెర్ల స్థానిక సంస్థల ఎన్నికల పోటీ చేసి గెలుపొందాలంటే మనలో ఐకమత్యం ఉండాలన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర్ల ఉద్యమ చైతన్య యాత్ర నిర్వహిస్తానన్నారు.ఈ సందర్భంగా వడ్డెరల చరిత్ర అధ్యయనం గురించి వివరిస్తూ ఈ విధంగా మా ట్లాడారు.ఆదిమకాలం నుండి రాతి కట్టడాలకు జీవం పోసి న ఆదిమతెగలలో వడ్డెర కులం కూడా ఒకటి. వడ్డెరలు ఊర్లల్లో, పట్టణాల్లో చెరువులు, బావులు, కాలువలు తవ్వ కాలు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. మరికొందరు బండ లు కొట్టే వారు, ఎక్కడ పనులు దొరికితే అక్కడికి వలస వెళ్తూ సంచార జీవనం చేస్తుంటారు..అయితే, గ్లోబలైజేషన్ వడ్డెరల పనివిధానంలో మార్పులు తీసుకువచ్చింది. జేసీబీ, ట్రాక్టర్, డ్రిల్లింగ్, క్రషర్ మిషన్ అంటూ మిషన్లమీద ఆధా రపడుతున్నప్పటికీ, కొందరు మాత్రం నేటికీ అవే పనుల అనగా బండలను పగలకొడుతూ జీవితం పై ఆధారపడి బతుకుతున్నారు.భారతీయ ప్రజాసమూహాలన్నీ ఏదో ఒక కుల నిర్మాణపు పోగులో భాగంగా ఉంటాయి. ఈ కుల చట్రంలో అతికొద్ది కులాలకు మాత్రమే ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వేచ్ఛ ఉంటుంది. మిగతా అట్టడుగు కులాలన్నీ అంటరానివిగా ఉంటూ చదువులకు, అభివృద్ధికి దూరంగా జీవిస్తూ ఉన్నాయి. ఒకప్పుడు ఇల్లు కట్టాలి అంటే ముందు గా రాయి కోసం వడ్డెరలను సంప్రదించేవారు. అదే రాతి కట్టడం అయితే వీరి చేతుల మీదుగానే పూర్తయ్యేది, మం చి నీటి నూతులు వీరు మాత్రమే తవ్వేవారు. కాలంతో మా ర్పులు జరిగి బోరు బండ్లు, ఆధునిక మిషన్ల ఉపయోగం ఎక్కువైంది.. దీంతో వడ్డెరలు ఆర్థికంగా నిలబడలేక కాలం తో పరిగెత్తలేక ఈ యంత్రాల వినియోగంతో వాళ్ల ఉపాధి కి గండి పడుతోంది. ఇలా వలస వెళ్లిన ప్రతిచోట పెద్ద పెద్ద క్వారీల వద్ద, ప్రాజెక్టుల వద్ద, రోడ్ల పక్కన గుడిసెలు వేసుకొని జీవించే వీరి జీవితాలకు రక్షణ లేదు, ప్రమాదవ శాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే పట్టించుకునే వారే లేరు, వీరు పనిచేసే ప్రతిచోటా కనీస సౌకర్యాలు కూడా లేక సరై న వైద్యం అందక చనిపోయిన వారు ఎందరో ఉన్నారు, ప్రమాదంలో కాళ్లు, చేతులు విరిగి నిస్సహాయులుగా మిగి లిన వారు మరికొందరు. వీరంతా అసంఘటితంగా పనిచే స్తుండటం వీరి దౌర్భాగ్యానికి మరొక కారణం.తిరుగుబాటు వీరులుగా..1857 స్వాతంత్ర్య ఉద్యమంలో పాళెగాళ్ల పోరా టయోధుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సర్వ సైన్యా ధ్యక్షుడిగా పనిచేసి తన ధైర్య సాహసాలతో బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసిన రేనాటి వీరుడు ఒడ్డే ఓబన్న దగ్గరి నుండి గడిచిన తెలంగాణ ఉద్యమంలో కూడా చురుగ్గా పాల్గొన్న వడ్డెర నాయకులు, మరెందరో యువకులు పాత్ర ఎంతో ఉంది. మొదటి నుండి రాజకీయ, సామాజిక, ఆర్థి క నిర్లక్ష్యానికి గురైన వడ్డెరలు కాలక్రమేణా సంచార జాతి గా మారిపోయారు. స్వాతంత్ర్యం వచ్చాక ఎరుకల, యానా దులు, లంబాడి, వడ్డెర వంటి సంచార జాతుల కులాలను విముక్త జాతులుగా పరిగణించారు, కాగా కాలక్రమేణా ఎరుకల, యానాదుల, లంబాడి కులాలను 1972లో ఎస్టీ లో చేర్చారు, ఒక్క వడ్డెర కులాన్ని మాత్రం బీసీ-ఏ గా చేర్చారు, అప్పటికే ఆర్థికంగా వెనుకబడిన వడ్డెరలు నాటి నుండి నేటి వరకూ తమను కూడా ఎస్టీలో చేర్చండి, మా కంటూ రిజర్వేషన్ ఇవ్వండి, ఆర్థికంగా ఎదిగే అవకాశం కల్పించండి అంటూ నినదిస్తూనే ఉన్నారు, శ్రమ జీవులుగా బతికే వీరిని ఇప్పటి వరకూ ప్రభుత్వం గుర్తించిందే లేదు. మాటిచ్చి తప్పిన కేసీఆర్ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా వడ్డెరలు వారి ఉనికి కోసం నాటి నుండి నేటి వరకూ ప్రయత్నిస్తూనే ఉన్నారు, ప్రజాస్వామ్య దేశంలో సామాజిక న్యాయం లోపించింది. ఇప్పటి వరకు వడ్డెరల నుండి ఒక ఎమ్మెల్యే, ఎంపీని కాదు కదా ఎమ్ఎల్ సీని కూడా చూడలేకపోయాం. తెలంగాణ ప్రభుత్వం రాక ముందు మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్న మాజీ ముఖ్యమం త్రి కేసీఆర్ తెలంగాణ వస్తే వడ్డెరలను బీసీ-ఏ నుండి ఎస్టీ లోకి చేర్చుతామని మాటిచ్చారు. ఆనాటి నుండి ఆయన చివరి ఎన్నికల వరకు కూడా ఇదే మాట చెబుతూ వచ్చా రు. కానీ తెలంగాణ వచ్చి అభివృద్ధి అంటూ దశాబ్ది ఉత్స వాలు అయితే జరుపుకున్నారే తప్ప వడ్డెర జీవితాల్లో ఎ లాంటి వెలుగు తేలేదు.కర్ణాటక తదితర రాష్ట్రాల్లో వడ్డెరలు ఎస్సీలుగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారు, తెలంగాణలో మాత్రం వడ్డెర బతుకులు ఎక్కడ వేసిన గొం గళి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా చొరవ తీసుకుని వడ్డెరలను బీసీ-ఏ నుండి ఎస్టీ లోకి చేర్చి రిజర్వేషన్ కల్పిస్తే వారి విద్యా, ఉ ద్యోగ అవకాశాలు మెరుగుపడి ఆర్థికంగా ఎదగడమే కా కుండా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కుల ను వినియోగించుకొని రాజ్యాధికారం వైపుగా కూడా రేపటి యువత అడుగులు వేయగలుగుతారు. ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో ఎన్డీఏ అధికారంలోకి రాగానే వడ్డెరలను ఎస్టీలో చే ర్చుతామని ఇచ్చిన హామీని నిలుపుకోవాలి. తెలుగు రాష్ట్రా ల్లో ఉన్నటువంటి వడ్డెరలకు రాజకీయ అవకాశాలను క ల్పించి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడవలసిన బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది అని ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆ లోచించి వడ్డెరలను ఎస్టీలో చేర్చాలని లేదంటే దీనిపై భవి ష్యత్తు కార్యచరణను ప్రకటిస్తామని ఆయన తెలియజేశారు.

# డప్పు చప్పుళ్ళు... పోతరాజుల ఆటలు

## సాంప్రదాయ దుస్తులు.... నెత్తిన బోనాలు ఆకట్టుకున్న విద్యార్థుల బోనాల వేడుకలు

వాస్తవం : బాలాపూర్



వీధి వీధిన డబ్బు చప్పుళ్ళు...పోతరాజుల ఆటలు...సాంప్ర దాయ దుస్తులతో నెత్తిన బోనంతో అమ్మవారికి సమర్పిం చుకున్నారు విద్యార్థులు. తెలంగాణ సంస్కృతి సాంప్రదా యాలను కాపాడేందుకు వివిధ పాఠశాలల యాజమాన్యం శనివారం విద్యార్థులతో బోనాల పండుగలు ఘనంగా నిర్వహించారు. బడంగ్పేట్ మున్సిపల్ పరిధిలోని లార్డ్స్ స్కూల్, గాయత్రి స్కూల్, శ్రీ చైతన్య తదితర పాఠశాలల్లో బోనాల వేడుకలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులుచే బోనాలు, పోతరాజుల వేషాలు వేయించారు. పుర వీధు ల్లో బోనాలు తలపై ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో నృత్యా లు చేస్తూ ఆలయాల వద్దకు చేరుకొని బోనాలు సమర్పిం చారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగు కా కుండా విద్యార్థులు ఈ ఆచారాలను నేర్చుకోవాలని ఉపా ధ్యాయులు సూచించారు.





జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



## విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి



### డిసి రవికుమార్

వాస్తవం : రాజేంద్రనగర్

వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితులనైన ఎదుర్కోవడానికి అధికారులు సిబ్బంది సిద్ధంగా ఉండాలని రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవికుమార్ అన్నారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో మాన్సూన్ హైడ్రా టీం, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, యు బి డి అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ... వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే 15 నిమిషాలలోపు సిబ్బంది అక్కడికి చేరుకొని సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండి వర్షం నీరు రోడ్లపై నిలవకుండా చూడాలని సూచించారు. అందరూ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



### కమ్మర్‌పల్లిలో ఘటన

వాస్తవం : మోర్తాడ్ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి గ్రామ శివారులో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇరగదిండ్ల శంకర్ (45) శనివారం రోజున మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతి చెందారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జులై 18,న రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో కమ్మర్‌పల్లి గ్రామ శివారులోని శుక్రవారం దేవి గుడి వద్ద తన హెచ్.ఎఫ్. డీలక్స్ బైక్ (నంబర్ %ూ16 జూ% 8233)పై వెళున్న శంకర్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయనకు తలకు, ఎడమ చేతికి, ఎడమ కాలికి తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే స్పందించిన స్థానికులు శంకర్‌ను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రోజున (జులై 19, న) మధ్యాహ్నం 3:35 గంటలకు ఆయన కన్నుమూశారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు కమ్మర్‌పల్లి ఎస్సై జి. అనిల్ రెడ్డి తెలిపారు.

# రైతుల ఖాతాల్లో పిఎం కిసాన్ డబ్బులు జమ

### మండల వ్యవసాయ అధికారి టి రమ్య శ్రీ రైతులు ఈ-కేవైసి,ఫార్మార్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



వాస్తవం : చిగురుమామిడి

పీఎం కిసాన్ యోజన డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ ఏడాది జమ అవుతున్నాయని శనివారం మండల వ్యవసాయ అధికారి టి రమ్య శ్రీ తెలిపారు.ప్రస్తుతం 20వ విడత 2000 రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ అవ్వనున్నాయని,గత 19వ విడత డబ్బులు రెండు వేల రూపాయలు రైతుల అకౌంట్లో జమ అయ్యాయన్నారు.21వ విడతలో మరో రెండు వేల రూపాయలు రైతుల అకౌంట్లో జమ అయితే ఏడాదికి ఒక ఎకరాకు 6000 రూపాయలు పిఎం కిసాన్ యోజన డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుందని పేర్కొన్నారు.ఈ డబ్బులను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో కానీ రుణం రూపంలో కానీ అందించడం లేదని నేరుగా రైతులకు చేకూర్చే ఆర్థిక లబ్ధిలో భాగంగా డబ్బులను రైతుల ఖాతాల్లో డైరెక్ట్ టు బెనిఫిషరీ ట్రాన్స్ ఫర్ పద్ధతిలో బదిలీ చేస్తున్నారన్నారు.పిఎం కిసాన్ యోజనకు ఈకెవైసి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు.రైతులు ఈ కేవైసీని బ్యాంక్ ఖాతా,ఆధార్‌తో లింక్ చేసి ఉందా లేదా చెక్ చేసుకోవాలన్నారు.పేరు,మొబైల్ నంబర్,బ్యాంకు ఖాతా నంబర్‌లో ఎటువంటి లోపాలు లేకుండా నిర్ధారించుకోవాలన్నారు.అధికారిక వెబ్‌సైట్ pmkisan.gov.in ని సందర్శించి లేదా సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ వద్దకు వెళ్లి వివరాలను తనిఖీ చేసుకోవచ్చన్నారు.ఈ కేవైసీ కి 2 రోజుల గడువు మాత్రమే ఉన్నందున సంబంధిత గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు.దేశంలోని ప్రతి రైతుకు 14 నెంబర్లతో కూడిన విశిష్ట యూనికోడ్ ని కేటాయించాలని కేంద్రం ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ ఈ ప్రాజెక్టును చేపట్టారన్నారు.భూమి ఉన్న ప్రతి రైతుకు భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుందన్నారు.రెవెన్యూశాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందని,ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదన్నారు.కేవలం రెవెన్యూ శాఖ వద్ద భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందని పిఎం కిసాన్ లబ్ధి దారులకు తదుపరి విడుత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంబంధించిన పథకాలు అయిన రైతు భరోసా,రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీ కి ఏ సంబంధం లేదన్నారు.రైతులు ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

## కాలేజీలో మౌలిక వసతులు కల్పించండి



వాస్తవం : వేములవాడ

వేములవాడ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులు అన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను వారు సందర్శించారు. శిథిలమైన వాష్ రూమ్స్, లైబ్రరీ, విరిగిన బెంచీలు ప్రధాన సమస్యలుగా ఉన్నాయని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ సంజనతో పాటు సాయిభరత్, శివ ఉన్నారు.

## నూతన అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన



వాస్తవం : మద్దిరాల

మద్దిరాల మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో నూతనంగా 12లక్షల ఎమ్ జీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించపతలపెట్టిన అంగన్‌వాడీ భవనానికి శనివారం శంకుస్థాపన చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కానుండి రైతు రుణమాఫీ. ఉచిత కరెంటు .బోనస్ .సన్న బియ్యం రేషన్ కార్డులు కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తోనే సాధ్యం అని అన్నారు. పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి వారి కళ్ళలో ఆనందాన్ని చూడడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకన్న, మద్దిరాల మండలం అధ్యక్షులు ముక్కల అవిలమల్లు, నూతనకల్ మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుమతి, సేవాదల్ అధ్యక్షులు వల్లపు రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సురేష్ ,మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ దండంపల్లి ఉమేష్,చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కొమ్ము అంజయ్య, వెంకన్న, గ్రామ మహిళా అధ్యక్షురాలు వనజ,మండల నాయకులు చామకూరి శ్రీనివాస్, గజ్జి యాకయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రెడిట్ కార్డ్ యాక్టివేషన్ పేరిట సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర సైబర్ నిందుతుడు అరెస్ట్

## మరో నిందితుడు పరారీ

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



వాస్తవం : సిరిసిల్ల

క్రెడిట్ కార్డు యాక్టివేషన్ పేరిట వాట్స్ ఆఫ్ లింక్‌తో సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నిందితుడిని శనివారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.రపిడో కొరియర్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తుల నుండి మొబైల్ ఫోన్స్,సిమ్ కార్డ్స్ సేకరణ,మోసాల అంతరం తిరిగి కొరియర్ ద్వారా పంపడంతో నిందుతులకు గుర్తుతెలియని వ్యక్తుల నుండి రాపిడో ద్వారా ప్రతి లక్ష రూపాయలకు రూ. 2500 కమిషన్.దేశవ్యాప్తంగా ఎన్ సి ఆర్ పి పోర్టల్ నందు 60 ఫిర్యాదులు , సుమారు 50 లక్షల రూపాయల మోసాలు. నిందితుడిని అదుపులోకి తీసుకొని ఒక కారు, 6 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే శనివారం వివరిస్తూ.... సైబర్ నిందుతున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సైబర్ టీమ్,సిరిసిల్ల పట్టణ పోలీసులను అభినందించారు.హైదరాబాద్‌కి చెందిన నిందితుడి మహమ్మద్ ఖలీం (32) ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు, కలకత్తా కు చెందిన అంకిత్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.నేరం చేసిన విధానంపై వివరిస్తూ ప్రజలందరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.సిరిసిల్ల పట్టణానికి చెందిన సురేష్ కుమార్ అనే వ్యక్తి వీరి చేతిలో మోసపోగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా సిరిసిల్ల పట్టణ పోలీసులు అంతర్ రాష్ట్ర సైబర్ నిందుతున్ని పట్టుకోవడంలో కృషి చేసిన సైబర్ ఆర్ఎస్ఐ జునైద్, సైబర్ టీమ్ గంగరెడ్డి, కిట్టు, మహేష్,శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సి

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా స్థాయి కార్యశాల నిర్వహించబడింది.జిల్లా కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే యెెండాల లక్ష్మీనారాయణ, పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు నేతకాని వెంకటేష్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి,బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ గోమాస శ్రీనివాస్ పాల్గొన్నారు.దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలో చర్చించడమే ప్రధాన ఎజెండాగా ఈ కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అనుకూల వాతావరణం ఉంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి, జడ్పిటిసి సీట్ల కైవసం చేసుకోవాలని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో విఫలల గూర్చి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చి అమలు చేయని హామీల పైన ఇంటింటి ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. గత,ప్రస్తుత ప్రభుత్వాలపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని వ్యాఖ్యానించారు.ఈసారి బీజేపీని కోరుకుంటున్నారనీ స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామగ్రామాన కాంగ్రెస్,బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలను,వారసత్వ రాజకీయాలను ప్రజలకు ఎత్తిచూపాలి.అలాగే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని ప్రజలకు తెలియజెప్పాలి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలారపు పర్వతాలు, సురేష్ రెడ్డి,నారాయణరెడ్డి, రామగుండం అసెంబ్లీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమవారం లావణ్య,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిఎం శ్రీ చందుర్తి ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో బోనాల పండుగ



వాస్తవం : చందుర్తి

తెలంగాణ రాష్ట్ర పండుగ ను పురస్కరించుకొని పిఎం శ్రీ చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో శనివారం బోనాల పండుగ ను అంగరంగ వైభవంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థినివిద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక బోనాలు తయారుచేసి ఉపాధ్యాయుల సహకారంతో అమ్మవారికి సమర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బోనాల పండుగ విశిష్టతపై పండగ యొక్క గొప్పతనాన్ని వివరించారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా విద్యార్థినిలు అమ్మవారి వేషధారణలో, విద్యార్థులు పోతరాజుల వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత, ఉపాధ్యాయులు గుర్రం బాలకిషన్,ప్రసాద్, శ్రీధర్,రవి, నరేష్,మమత, స్వప్న, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలు దాడిలో చిన్నారి మృతి జన్మదిన తర్వాత విషాదం



## నర్సాపూర్ నియోజకవర్గ వాస్తవం

నర్సాపూర్

నియోజకవర్గం శివంపేట్ మండలం రూప తండాలో విషాదం ఘటన చోటుచేసుకుంది. వీధి కుక్కలు దాడిలో నితున్ అని 6 ఏళ్ల బాలుడు మృతి శనివారం ఉదయం కిరాణం దుకాణానికి వెళ్లిన సమయంలో ఈ దాడి జరిగింది స్థానికుల వివరాల ప్రకారం బాలుడు నితున్ ఇంటి సమీపంలోని కిరాణా షాప్ కు వెళుతున్నప్పుడు అకస్మాత్తుగా వీధిలో సంచరిస్తున్న నాలుగు కుక్కలు అతనిపై ఒకసారిగా దాడి చేశాయి. శరీరంపై తీవ్ర గాయాలు చేశాయి. తండా వాసులు కేకలు వేయడంతో కుక్కలు దాడి చేశాయి. శరీరంపై తీవ్ర గాయాలు చేశాయి. తండా వాసులు కేకలు వేయడంతో కుక్కలు తప్పించుకున్నాయి. బాలుడి తలకు మెడకు తీవ్ర గాయాలవడంతో బాలుడి అత్యవసరంగా నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే శరీరంలో ఇన్ఫెక్షన్ వ్యాపించడంతో డాక్టర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు బాలుడి చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. నితున్ జన్మదినం వేడుకలు కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కానీ మరుసటి రోజే ఇలా విషాదం చోటు చేసుకోవడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తాండ ప్రజలు తీవ్రతో విషాదంలో మునిగి పోయారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో వీధి కుక్కల దాడులు ఎక్కువవుతున్నాయి. అయినా పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని ఓ గ్రామస్తుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో వీధి కుక్కల కల్లోలం కొనసాగిస్తుండగా బాధితుల సంఖ్య పెరిగిపోతుంది.

# క్షేత్ర పర్యటన %-% విద్యార్థులు వరి నాట్లు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం ఎన్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థులు పరిసర ప్రాంతంలోని ఒక పొలంలో క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులతో కలిసి వరి నాట్లను వేశారు. పల్లె జీవన విధానాన్ని, వ్యవసాయ పద్ధతులను దగ్గరగా గమనించే అవకాశం విద్యార్థులకు లభించింది. రైతులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు వరి నాట్లు వాటి ప్రాముఖ్యత, ప్రక్రియ, విత్తనాల ఎంపిక, సాగు విధానాల గురించి వివరంగా తెలియజేశారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా నాట్లలో పాల్గొని ఆ ప్రక్రియను ఆసక్తిగా గమనించారు. ఈ కార్యక్రమం వారి పాఠ్యాంశాలకు అనుబంధంగా, పరిశీలనాత్మక విద్యకు తోడ్పడే విధంగా ఏర్పాటైంది. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత రాణి, ఉపాధ్యాయులు శ్రీరాముల నరేందర్, ఫారం లక్ష్మీనారాయణ ,జక్కని శివప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కోట రాజబాబుగౌడ్



వాస్తవం : రామగిరి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు కోట రాజబాబుగౌ డ్ ను ని యమించిన మంత్రి దుద్ది ళ్ల శ్రీధర్ బాబు,పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు కు రామగిరి తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్కకొమురయ్యగౌడ్ హృదయపూర్వక ధన్యవా దాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఎన్నో దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తూ,ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రతి గెలుపులో భాగమై..అదే స్ఫూర్తితో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రతి గెలుపులో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఆయన కృషి అభినందియం,గతం లో మహదేవ్ పూర్ సర్పంచిగా,కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ గా పనిచేసేందుకు కోట రాజబాబు కు అవకాశం కల్పించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరోమారు జిల్లాస్థాయి పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని,దుద్దిళ్ల కుటుంబాన్ని నమ్ముకుని ప్రజాసేవ చేసేవారందరికి,ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల నాయకులకు సముచిత అవకాశాలు కల్పించడంలో శ్రీధర్ బాబు ఎప్పుడూ ముందుంటారని మరోమారు రుజువైందని అన్నారు.కోట రాజబాబు అద్భుతంగా పని చేసి ఆ పదవికి వన్నె తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రామ గ్రామాన బీసీ ల పోరుబాట



### మేమెంతో మాకంత కరపత్రం ఆవిష్కరణ

వాస్తవం : చందుర్తి
చందుర్తి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో శనివారం మేమెంతో మాకంత కరపత్రాన్ని ఆవిష్కరించారు. 60 శాతం ఉన్న బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో కరపత్రం పంచుతూ గ్రామ గ్రామాన బీసీలను చైతన్య పరుస్తున్నారు.బీసీ హక్కుల పోరాటం లో భాగంగా చందుర్తి గ్రామ బీసీ నాయకులను కలిసి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శు మాట్లాడుతూ..స్థానిక సంస్థ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు ఆడినెన్సును గవర్నర్ తొందరగా ఆమోదించాలని కోరారు. పార్టీలకు అతీతంగా బీసీ వర్గం ఏకతాటిపైకి వచ్చి బీసీల హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చందుర్తి మండల కేంద్రంలో బీసీ కుల సంఘం నాయకులు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాలతో వృద్ధుడు ఉరివేసుకొని ఆత్మహత్య



వాస్తవం : తంగళ్ళపల్లి
రాజన్నసిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంపద్మనగర్ గ్రామానికి చెందిన అనారోగ్య కారణాలతో వృద్ధుడు ఉరివేసుకొని ఆత్మహత్య. పద్మనగర్ గ్రామానికి చెందిన కుడిక్యాల సిద్ధిరాములు, తండ్రి వెంకటయ్య, వయసు 73 సంవత్సరాలు, కులం పద్మశాలి అనువతడు వృద్ధాప్యంలో ఉండి, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేవాడని పలు ఆసుపత్రులలో చూయించి వైద్యం చేయించిన మృతుని యొక్క ఆరోగ్యం నయం కాలేదని ఇటి క్రమంలో నిన్న శుక్రవారం నాడు రాత్రి 9:00 గంటల సమయంలో మృతుడు భోజనం చేసి తన గదిలో పడుకున్నాడు అని ఈ రోజు ఉదయం 3:30 సమయంలో నిద్ర లేచి చూడగా మృతుడు ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డు ఇనుప పైపుకు లుంగీ తొ ఉరివేసుకొని చనిపోయినాడు అని ఫిర్యాదు యొక్క కొడుకు అయిన కుడిక్యాల కుమారస్వామి దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ తంగళ్ళపల్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాను తెలిపినారు.కుడిక్యాల సిద్ధిరాములు, తండ్రి వెంకటయ్య, వయసు 73 సంవత్సరాలు, కులం పద్మశాలి అనువతడు వృద్ధాప్యంలో ఉండి, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేవాడని పలు ఆసుపత్రులలో చూయించి వైద్యం చేయించిన మృతుని యొక్క ఆరోగ్యం నయం కాలేదని ఇటి క్రమంలో నిన్న అనగా తేదీ:-18.07.2025 నాడు రాత్రి 9:00 గంటల సమయంలో మృతుడు భోజనం చేసి తన గదిలో పడుకున్నాడు అని ఈరోజు ఉదయం 3:30 సమయంలో నిద్ర లేచి చూడగా మృతుడు ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డు ఇనుప పైపుకు లుంగీ తొ ఉరివేసుకొని చనిపోయినాడు అని ఫిర్యాదు యొక్క కొడుకు అయిన కుడిక్యాల కుమారస్వామి దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ తంగళ్ళపల్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాను తెలిపినారు.

## ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి



వాస్తవం : చేవెళ్ల
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్లాస్ రూముల కొరత ఉండడం తో గత వారం రోజుల క్రితం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు .సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కళాశాలలో ఉన్నటువంటి ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్నటువంటి రెండు గదులను పరిశీలించి వాటిని డిగ్రీ కళాశాల కేటాయించవలసిందిగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆదేశించగా సానుకూలంగా స్పందించి డిగ్రీ కళాశాలకు ఉపయోగించుకోవడానికి అంగీకరించారు... జూనియర్ & డిగ్రీ కళాశాలలో పరిశీలించడానికి వెళ్ళినా సబితా ఇంద్రారెడ్డి అక్కడ క్లాస్ రూమ్ లో విద్యార్థిని విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు తో మాట్లాడుతున్న క్రమంలో కొందరు ఆర్టీసీ బస్సుల వల్ల ఇబ్బందిగా ఉన్నట్టు చెప్పు కాలేజీ దగ్గర బస్సులు ఆపకుండా మహేశ్వరం చౌరస్తా పై ఆపడం వల్ల అక్కడినుండి కాలేజీ వరకు నడుచుకుంటూ రావాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తపరిచగా, డిపో మేనేజర్ తో మాట్లాడి ఇక్కడ రిక్వెస్ట్ బస్ స్టాఫ్ ను ఏర్పాటు చేస్తానని విద్యార్థిని విద్యార్థులకు చెప్పారు.కీ'శే' చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం మండలం ఈనెల 9వ తేదీన జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన దిల్వార్ గూడ మాజీ సర్పంచ్ లికీ'శే' పరిగి చంద్రశేఖర్ రెడ్డి సతీమణి కుమారుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ మీ కుటుంబానికి మేము మా పార్టీ నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు .సబితా ఇంద్రారెడ్డి తోపాటు..కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రి రాజేష్ , లచ్యా నాయక్, కాడమోని ప్రభాకర్, మోతిలాల్ , వెంకట్ రాజిరెడ్డి , విద్యాకర్ రెడ్డి పాల్గొన్నారు...

## శాంతియుత వాతవరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలి

### బెల్లంపల్లి ఏసీపీ. రవికుమార్



వాస్తవం : కాసిపేట
నేడు బొక్కల గుట్ట గాంధారి మైసమ్మ ఆలయంలో పెద్ద ఎత్తున జాతర జరుగుతుందని ఈ చుట్టు పక్కల ప్రాంతాల, గ్రామాల ప్రజలు పాల్గొంటారని అన్నారు.జాతరకు వచ్చు భక్తులు క్యూ-లైన్ లో వెళ్లి దర్శనం చేసుకోవాలని, డ్యూటీలో ఉన్న పోలీస్ కు సహకరించాలని కోరారు.జాతరకు వాహనాలలో వచ్చు భక్తులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, రాంగ్ రూట్ లో రాకూడదని, వాహనాల కు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే వాహనాలు పెట్టుకోవాలని, వాహన పూజలో వాహనాలను సరైన పద్ధతిలో పెట్టి పూజ అనంతరం పార్కింగ్ ఏరియాలో పెట్టుకోవాలని తెలిపారు.మందమర్రి సి. ఐ.శశిదర్ రెడ్డి మాట్లాడుతూ సిబ్బంది,తమకు కేటాయించిన డ్యూటీని సక్రమంగా ఎలాంటి పొరపాటు చేయకుండా నిర్వహించాలని, జాతరకు వచ్చే భక్తుల కు స్వేచ్ఛ వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేల చూడాలని, అన్నారు.భక్తులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, జాతర ముగిసిన తరువాత అందరు సురక్షితంగా ఇండ్లలోకి వెళ్లాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి సబ్ డివిజన్ లో గల ఎస్, ఐ, లు , పట్టణ ఎస్, ఐ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈరోజు కోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామంలో గత 60 70 సంవత్సరాల నుంచి భూ యజమాన్యం హక్కుల కొరకు పోరాడుతున్న రైతులు



వాస్తవం : చెన్నూర్ ఆర్ పి
మంచిర్యాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ దుర్గం అశోక్ అన్న ఆ ధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సందర్శించి రైతుల కు ఉన్న భూములపై హక్కు గురించి ఎన్ని సంవత్సరాలు ను ంచి దున్నుతున్నారు వారు అధికారుల చుట్టూ ఎన్ని సంవత్సరాలు నుండి తిరుగుతున్నారు అనేక విషయా లపై రైతులతో చర్చించి చెన్నూరుకు వచ్చి జిల్లా అధ్య క్షుల వారితో ప్రెస్ మీట్ లో పాల్గొని అనేక విషయా లపై అధ్యక్షులు రైతులకు అధికారులకు లీడర్లకు పలు సూచనలు ఇవ్వడం జరిగినది సీనియర్ నాయ కులు కాసెట్టి నాగేశ్వరరావు శిరీష మాజీ సర్పంచ్ కోటపల్లి మండల బిజెపి పార్టీ మాజీ ఉపాధ్యక్షులు పెద్దింటి పున్నం చందు కోటపల్లి మండలం బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు మంత్రి రామయ్య కోటపల్లి మండల జనరల్ సెక్రెటరీ కందుల వెంకటేష్ కోటప ల్లి గ్రామ బూత్ అధ్యక్షులు రాళ్ల బండి శ్యాంసుందర్ సర్వాయిపేట బూత్ అధ్యక్షులు దుర్గ మహేష్ చెన్నూ ర్ టౌన్ అధ్యక్షులు శ్రీపాల్ మాజీ అధ్యక్షులు జాడి తి రుపతి మాజీ కౌన్సిలర్లు కమ్మల శ్రీనివాస్ జి వెంకట నరసయ్య చెన్నూర్ రూరల్ మాజీ జనరల్ సెక్రెటరీ దుర్గం రాజబాబు సీనియర్ నాయకులు దుర్గం నం సింహులు కొడిపే మహేష్ తదితర రైతులు మహిళ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో బోనాల ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు



వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్ సి
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం విలేజ్ నాలె డ్జ్ ఐకాన్ స్కూల్ లో బోనాల ఉత్సవాన్ని భక్తి శ్రద్ధల తో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, విద్యా ర్థులు పోతురాజు వేషధారణలో పాల్గొని అందరినీ ఆ కట్టుకున్నారు. అలాగే పల్లకీ ఊరేగింపు, సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలో ప్రత్యే క ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణ సంప్రదా య అలంకరణలతో కళకళలాడింది.పాఠశాల కర స్పాండెంట్ ఎం.వై.రాజేష్ కుమార్ మాట్లాడుతూ సాం ప్రదాయాలు, సంస్కృతి, మానవ విలువలు విద్యార్థుల్లో పెంపొందించడమే మా లక్ష్యం. పిల్లలు పాఠశాలలో విద్యా బోధనతో పాటు మన సంస్కృతిని అభివృద్ధి చే సుకోవాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు ఉత్సాహంగా పాల్గొని వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

# మంథని కాకతీయ పాఠశాలలో బోనాల సంబరాలు



వాస్తవం : మంథని
తెలంగాణ బోనాల సందర్భంగా ముందస్తుగా కాకతీయ పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించా రు.ప్రతి సంవత్సరము ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాల సందర్భంగా కాకతీయ పాఠశాల విద్యార్థులు,ఉ పాధ్యాయిని ఉపాధ్యాయులు బోనమెత్తారు. ఈ సంద ర్భంగా కాకతీయ పాఠశాల ప్రాంగణం నుండి బోనమె త్తి ఊరేగింపుగా రేణుక ఎల్లమ్మ గుడి వరకు ఊరేగింపు గా వెళ్లారు.విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో రేణుక ఎల్లమ్మ గుడి వరకు బోనాలతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో ఈ శోభయాత్ర సాగింది.ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచారకులు రాష్ట్ర కార్యదర్శి రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ మన యొక్క తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అందరికీ తెలియజెప్పడం మన బాధ్య త అని ఇలాంటి కార్యక్రమము మంథని పట్టణంలో ని ర్వహించడం మొట్టమొదటిసారి అని ప్రశంసిస్తూ పాఠ శాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డికి భగవద్గీతను అందజేయ డం జరిగింది.అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ వానలు బాగా కురవాలని ప్రజలంద రూ సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని కోరుకుంటూ అమ్మవారి దీవెనలు అందరికీ కలగాలని ఆకాంక్షించారు.మంథని డివిజన్లోనే ఇలాంటి కార్యక్రమ ము నిర్వహించడం మొట్టమొదటిసారి అని అన్నారు.అ నంతరము రేణుక ఎల్లమ్మ గుడిలో ఉపాధ్యాయిని ఉపా ధ్యాయులు విద్యార్థులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.పాఠశాల డైరెక్టర్లు,ఉపాధ్యాయి ని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో అక్రమ సెల్లార్ ముంపు

**చిన్న వర్షానికే నీట మునిగిన భవనం**
**అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**
**ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?**
**అధికారులను నిలదీస్తున్న ప్రజలు**
**అక్రమ నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చిన సర్కిల్ 26 అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్**





వాస్తవం కుత్బుల్లాపూర్ ఆర్ సి
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సర్కిల్ 26లో శుక్రవారం కురిసిన కొద్దిపాటి వర్షానికి రా ఒకీ ఎదురుగా ఉన్న ఒక అక్రమ సెల్లార్ భవనం పూర్తిగా వరదనీటిలో మునిగిపోయింది. చిన్నపాటి వర్షానికే ఈ భవనం ముంపునకు గురవుతుండటంతో అక్కడి నివాసిత లు తీవ్ర భయాందోళనకు లోనవుతున్నారు.ఈ భవనం నిర్మాణ సమయంలోనే వివిధ పత్రికలలో వార్త కథనాలు వచ్చిన,స్థానికులు అనేక మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని మండిపడుతున్నారు. పట్టణ ప్రణాళిక, జీహెచ్ఎంసి అధికారులు తమ కర్తవ్యాన్ని విస్మ రించారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అప్రమత్తమై ఈ అక్రమ సెల్లార్ పై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డి మాండ్ చేశారు."ప్రతి వర్షానికీ మేము భయంతో గడుపు తున్నాం. ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు సహకరిం చే అధికారులు, నిర్లక్ష్యంగా వ్యవహరించే శాఖలపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ప్రాణాలు పోయే పరి స్థితి వచ్చి తీరే లోపు అధికారులు స్పందించాలని, సెల్లార్ భవనాన్ని తొలగించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపా లని గాజులరామారం వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# కోటపల్లి కేంద్రం లో ఇద్దరు కార్మికులు చనిపోతే కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఎక్కడ??

## డాక్టర్ రాజా రమేష్



వాస్తవం : చెన్నూర్ ఆర్సి
బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి డాక్ట ర్ రాజా రమేష్ వారి ఇంటికి వెళ్లి రెండు కుటుంబాల ను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజే స్తూ బి ఆర్ ఎస్ పార్టీ తరుపున రెండు కుటుంబాలకు రేపు జరిగే కార్యక్రమానికి బియ్యము మరియు ఆర్థిక సహాయం అందించారు.చెన్నూర్ నియోజకవర్గం కోట పల్లి మండలంలో నిన్న ఇందిరమ్మ ఇల్లు కట్టే క్రమంలో దురదృష్టవశాత్తు గోడ పైన పడి ఇద్దరు కూలి కార్మికు లు చనిపోతే సొంత నియోజకవర్గం మైన పట్టించుకొని కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, కలెక్టర్ ఇతర అధికారులు స్పందించక పోవడం చాల బాధాకరం,విచా రణకరం మరియు దురదృష్టం అని చెన్నూర్ నియోజక వర్గ బీఆర్ఎస్‌పార్టీ ఇంచార్జి డాక్టర్‌రాజారమేష్ అన్నారు.